విరించి శతకము

డా॥ డి.యస్. గణపతిరావు

విరించి శతకము

డా॥ డి.యస్. గణపతిరావు

విరించి శతకము

డా॥ డి.యస్. గణపతిరావు

సర్వహక్కులు గ్రంథకర్తవి

మొదటి ముద్రణ : 2023

Dr. D.S. Ganapati Rao
Flat No. 202, Vietla Vantage
Pedawaltair Junction,
Vijaya Nagar Palace Layout
VISAKHAPATNAM - AP - 530 017
Cell : 98491 29917
e-mail : drdsganapatirao@gmail.com

Presented serially in Whatsapp

E-books
K. Prakash
Cell : 9652275487
e-mail : kpkonathalaprakash@gmail.com

వెల : అమూల్యము

విధే స నిందో్య యః ప్రాగేకమేవాహరచ్ఛిరః అని సంస్కృతకవి విరుచుకుపడితే, ధాతన్ తిట్టగరాదు గాని – అంటూ ధూర్జటి కసురుకున్నాడు. ఇంత చనవరితో మీరాడిన సరసాలు అమోఘం – అపూర్వం. ప్రతి పద్య చమత్కృతి అలనాడు చేమకూర వేంకటకవిది – నేడు దేవగుప్తాపు గణపతిరావుది.

మళ్ళీ శతకమంతా ఇక్కడ ఎత్తిపోతలు చెయ్యడం భావ్యం కాదు కనక – బలవంతాన కొన్ని పద్యాలను మినహాయించి, వదలలేని వదులుకోలేని కొన్ని పద్యాలను మాత్రం లఘువుగా ప్రస్తావిస్తాను – నా తృప్తికోసం.

బొడ్డూడని బుడ్డోడి ఎనిమిది బుగ్గల్ని ముద్దాడి మురిసిపోయే మహాభాగ్యం లక్ష్మీదేవికి దక్కితే; దీనికి పై చెయ్యిగా పన్నెండు బుగ్గల్ని ముద్దాడి మురిసి పోయింది పార్వతీదేవి. ఈ స్ఫురణ కలిగించిన ''స్కందం'' మీ శతకంలో ఆరోది కావడం కేవలం కాకతాళీయమే నంటారా? ఏమైన పలుకువెలంది పెనిమిటిని కావ్యానికి ఎత్తుకున్నందుకు ఆ తల్లి మీకు మంచి పలుకుబడినే (7) ప్రసాదించింది.

బ్రహ్మదేవుడి నవసృజన యాత్రకు లంగరుతో సహా

గిలిగిచ్చకాయలు, చీమతలలు – ఇవన్నీ క్రొంగ్రొత్త గిలిగింతలు. కట్టెలలోనే అనలం దాచిన ప్రజ్ఞను ప్రస్తావించడం (50) చాలా గంభీరమైన వైజ్ఞానిక విశేషం. అగ్ని గర్భాం శమీమివ అన్నాడు కాళిదాసు. 53–54 పద్యాలు కూడా వైజ్ఞానిక విస్ఫోటనలే.

తాను చేసిన మనిషి బొమ్మలోని మనస్సుకి తన తూగుటూయల చంచలత్వాన్ని అతికించాడట విరించి (55). నా మనస్సు ఆగని తూగుటుయ్యాల. రావయ్యా! చిన్ని కృష్ణా! నీకిది పవళింపు సేవ అన్నారు నాడు సీతారామ యతీంద్రులు. ఇది అనురణించింది నా మనస్సులో, వాసుదేవ!

59 వ పద్యం ఒక పదకేళి. 60 వ పద్యం ఒక ప్రళయకేళి. తొలి సృష్టి – జలచరమే అంటోంది ఆధునిక విజ్ఞాన శాస్త్రం కూడా!!

బ్రహ్మచెముడు (67), నియంత (68) జగన్మిథ్యావాదంతో ఆది శంకరులు లీకు చెయ్యడం (70) బొమ్మలకు వారెంటీ అడగడం, (71) నాలుగు విల్లాలు (74) ఆట మాట సాలోచనల నటనలు (75) జీడిపిక్కలు ''మాధర'' (77) కుచెడు నువ్వులు సంచీడు గోధుమలు (78) అతిలోభికి పెనుసంపద (81) మార్చాలి నీ డిజైను (83) అలాగే దీని

విరించి గురించి

మా మామ్మ పేరు శ్యామలాంబ. ఆవిడ చిన్నప్పుడు ఎన్నో కథలు చెప్పేది. చాలా సంప్రదాయంగా జీవితాలు గడిపేరు ఆ తరం వాళ్ళు. ఆవిడా అలాగే అందరికీ వడ్డించి భోజనాలు అయ్యేయి అన్నవరకూ వీర మడి పాటించేది. ఏ పండుగ ఎలా చెయ్యాలో ఆ విధి విధానాలన్నీ ఆవిడకు కరతలామలకాలు. తెలుగు పంచాంగం, తిథులు మాత్రమే తెలుసు ఆవిడకి. ఇంగ్లీషు కాలెండరు చూడడం రాదు. రోజూ ఆవిడకి దేవుళ్ళు కలలోకి వచ్చేవారుట. ఇవాళ బ్రహ్మదేవుడు కలలోకి వచ్చేడురోయ్. "ఏమిటి నాయనా ఈ కలికాలం? ఇలా ఎన్నాళ్ళు? మహా ప్రళయం గా ఉంది అని అడిగేనురా" అనేది. బ్రహ్మ గారు ఏమన్నాడు మామ్మా? అని అడిగితే – ఏమీ అనలేదు, నవ్వి ఊరుకున్నాడంతే – అనేది.

ఇలాంటివి ఎన్నో మా మామ్మ గురించి తలుచుకున్నప్పుడు గుర్తు వస్తూ ఉంటాయి.

త్రిమూర్తుల్లో శివుడి మీదా విష్ణువు మీదా శతకాలు వ్రాసేం కదా బ్రహ్మగారి మీద కూడా వ్రాద్దామని అనుకున్నప్పుడు – మా మామ్మ బ్రహ్మ గారిని కలికాలం గురించి అడిగింది కదా.

1. ఇంతని చెప్పగ రానిది
ఇంతని యూహింప రాని దెవ్వనికైనన్
వింతలలో వింతని కీ
ర్తింతును నీ పనితనంపు తీరు విరించీ!

2. చుట్టకుదురు లేకుండా
చుట్టూతా కట్టుతాడు సుడి లేకుండా
ఎట్టా గోళమ్ముల నిల
బెట్టితివో శూన్య మందు బెట్టి విరించీ?!

3. దృశ్యమ్మైనవి కొన్ని, య
దృశ్యమ్మైనవి మరిన్ని తీరిచి నీవీ
స్పృశ్యా స్పృశ్యంబు నసా
దృశ్యంబుగ జేసినావు సృష్టి విరించీ!

4. బొడ్డున పుట్టిన తామర
బొడ్డున పుట్టినది మొదలు పుట్టించితివీ
విడ్డూరమైన జగతిని
బొడ్డూడని నాడె- తనరబొడ్డు- విరించీ!

5. కడుపుకు వెలుపల పిండము
పొడమిన పడు పాటులెల్ల పొడగట్టుటచే
కడుపున నిడి కాపాడితి
వడుగడుగున మానవాళి నరయ విరించీ!

11. ముడి సరుకుల నైదింటిని
ముడి వేసి సృజంచినావు బొమ్మల నిచటన్
నడిచే బొమ్మల జేసెడి
గడి తేరిన శిల్పివీవు కనగ విరించీ!

12. గతమున - ముదిసితి వనుచును
మతి తప్పినదనుచు నిన్ను మా పెద్దనగా
రతివాదము పాల్జేయుట
పితామహుల మచ్చర మనిపించు విరించీ!

13. ఇరవైన పద్యమందున
సరియైన పదమ్ములుంచి సత్కవి కవితల్
విరచించి నట్టులున్నది
పరికింపగ నీదు సృష్టి పరిధి విరించీ!

14. తిక్క గలవారు మాత్రమె
చక్కని పెను సృజన జేయ జాలుదురేమో
తిక్కన్న బ్రహ్మయై నీ
పక్కన నిలబడుటయె ఉపపత్తి విరించీ!

15. ఎవ్విధి నంబుజ నాభుడు
పువ్వులలో నునిచి నిన్ను పోషించుచు తా
పువ్వుల నమ్ముకొన నునిచి
అవ్వల కంపించె మరుని నతడు విరించీ!

21. వదనము భుజమ్ము లూరులు
పదములు కాకుండ నీవు ప్రభవించితి వ
య్యుదరపు కమలమున హరికి
కుదరదు నీ కులము తెలిసికొనగ విరించీ!

22. హరి బొడ్డులోన పూచిన
అరవిందపు మధువు మరిగి హ్లాదము తోడన్
వర వేదపు ఝంకారము
స్వరపరచు మిళిందమీవు సరిగ విరించీ!

23. అటు తండ్రి వైపు ముఖముల
నటియించుచు భయము - కొంటె నవ్వుల నిట్టే
యిటు తల్లి వైపు ముఖముల
నటనగ చూపించు నీకు నతులు విరించీ!

24. నాలుగు ముఖముల బ్రహ్మకు
మేలుగ గుడి కట్టుదమని మేము తలంపన్
గీలింప ముఖద్వారము
తేలగ లేదింత వరకు దిక్కు విరించీ!

25. నీ లోపల ప్రభవించిన
ఆలోచన లాకృతులయి ఆద్యంతంబౌ
ఆలోచనామృతంబై
జాలుగ ప్రవహించె నిచట జగతి విరించీ!

31. తననోట నువ్వు గింజై
నను నానగనీని చాన నానినదయ్యా
కన నీదు నాల్గు నోళ్లను
పని బట్టితి పంట నొక్కిపట్టి విరించీ

32. కలవారి కుర్రవాడికి
తలబిరుసు తలెత్తకుండ తలలో నాల్కై
పలుకులను నేర్పి చేలాం
చలమున ముడి వేసుకొనియె జాణ విరించీ!

33. గుడులు గుడింతమ్ముల నుడి
పడతిని నీ నోట భద్ర పరచు నెపమునన్
గుడినీ గుడి లోపలి లిం
గడినీ మింగిన తొలి మొనగాడ! విరించీ!

34. స్థిరమగు జ్ఞానము, దండము,
అరుదగు వర్చస్సు, దినుసు, ఆయువు, ముడియున్
గరి గలుగు ముళ్ళ మొక్కయు,
పురోహితుల పేళ్ల - మొదటి పొడివి విరించీ!

35. మెత్తని సుమమున కూర్చని
ముత్తాతల తాత తాత ముని మొనగాడై
విత్తిన సృష్టిన్నేళ్ళూ
కత్తెర బడకుండ బట్ట కట్టె విరించీ!

41. వలసిన ప్రతి దినుసూ కొన
వలసినదే వాయిదాల పద్ధతి లో - న
య్యలవాటు తోడ మోక్షము
నలవడనీ వాయిదాల నైన విరించీ!

42. పిండమ్ముల గూరిచి నీ
గండమ్ముల కాచ్చి బదరికా వనమందున్
నిండగు నయ్యలకా నది
గుండా దీర్తురు పితాళ్ల క్షుత్తు విరించీ!

43. ట్యాంకరు నీళ్లకు బిరడా
లింకా బిగియించలేము లీకగుచున్నన్
టెంకాయ లోన నీళ్లను
పొంకముగ బిగించినావు పొమ్ము విరించీ!

44. గిలిగిచ్చకాయ లోపల
గిలిగింతల విత్తనములు గిలగిలమన చి
ప్పలు విడదీయకనే నీ
వెలాగ పోసితివి లోన వింత విరించీ!

45. చిన్న చీమ తలలు చినచిన్న మొండెము
లతికి నట్టి నేర్పు లబ్బురమ్ము
లింత పనితనంబు వింత గొల్పును నీది
పరికరములు లేని పని విరించి!

51. విశ్వ మందు గలుగు వింతల నణువులో
దాచి పెట్టినట్టి ద్రష్ట వీవు!
ఇంత గుండెలో ననంత చైతన్యమ్ము
పోయ జాలినావుపో విరించి!

52. బహుళమైన సృష్టి బ్రహ్మాండ మనుటచే
పుట్టెనో జగత్తు పుట్టలేదొ
సొనల లోనె యింత సొగసైన - గుడ్డున
కావ లెంత చోద్యమో విరించి!

53. గగనము పెను చక్కి, గ్రహములు బంతులు
చక్కి తిప్పి బంతు లొక్క బిగిని
విసిరి పందెములను వేయించు చున్నావు
ఎవ్వు డాప తలతు విది విరించి!

54 గ్రహములన్ని కూర్చి కల్పించితివి "సృష్టి"
యనెడు యంత్ర రాజ మందులోన
జాడ తెలియ నట్టి "సర్వజ్ఞులము" మేము
అందు మాది భూగ్రహము విరించి !

55. అలలు డోగులాట లాడించగా తమ్మి
తూగుటూయ లందు నూగి యూగి
మనిషి బొమ్మ లోని మనసున కతికించి
నావు చంచలత్వమో విరించి!

61. తమ్మి దొన్నె లోని నెమ్ములో నీడాడి
గద్దె వోలు మధ్య దుద్దునెక్కి
ఉభయ చరము లన్న నూహ పొందినవాడ
నుతులు జేతు గైకొనుము విరించి!

62. ఉభయ చరములన్న ఊహలో ద్వంద్వమ్ము
బోధ పడిన యట్టి బుద్ధి తోడ
రూపు లోన ద్వంద్వ మేపు జూపినవాడ
నుతులు జేతు గైకొనుము విరించి!

63. విరివి తెలియనట్టి వేదపాథోరాశి
నెల్ల బుద్ధి తరచి ఎల్ల లెరిగి
అఖిల విద్యలందు నాద్యుడ వగువాడ
నుతులు జేతు గైకొనుము విరించి!

64. గాలిముద్ద చిదిపి గోలీలుగా జేసి
వాన నీటి తోపు లోన ముంచి
బూరె లట్లు గాలి బుడగల నందించ
గలవు - సున్నితంపు కళ విరించి!

65. తలిదండ్రుల ప్రశ్నించుట
తొలి హక్కే - తెలిసి కొనగ తొలి మెట్టదియే
వెలి వేయకు ప్రశ్నింతును
కలవెన్నో సందియములు కనుక విరించీ!

71. బొమ్మలు చేయుట నిజమే
బొమ్మలలో ప్రాణములను పోయుట నిజమే
బొమ్మలకై వారంటీ
లిమ్మంటే నోరు మెదవ వేమి విరించీ?!

72. లోపాలు కలుగు బొమ్మల
మాపాలికి వదిలి వైచి మమ్మన దగునా
పాపాలకు ఫలితమ్మని
నీ పనితనమిందు తెలియు నిజము విరించీ!

73. గత జన్మంబుల పాపము
వెతలకు కారణ మనునది పిడివాదమ్మో
గత జన్మంబుల బుజువులు
మృతి తోడనె పోవు వాదమేల విరించీ!

74. తల్లియు తండ్రియు నారుబ
యల్లో కాపురము చేయ నాదుకొనక నీ
విల్లాలి కొరకు నాలుగు
విల్లాలు స్థిరీకరింప వింత విరించీ!

75. మాటంతా ఆవిడదే
మాటలలో నటన నీది - మాటలు నటనల్
బాటగ పరచితివీ స
య్యాటకు నీ సృష్టి పేర నౌర విరించీ!

81. అతి లోభికి పెను సంపద
వితరణ గుణనిధికి జూడ పేదరికమ్మున్
జతజేయుట అతి తెలివో
మతిమరుపో తెలియదయ్య మాకు విరించీ!

82. టన్నుల కొద్దీ ఉప్పును
మున్నీటను కలిపి ఉప్పు ముద్దగ జేసే
వన్నా త్రాగే నీటికి
నెన్నగ నెద్దడికి గొంతులెండ విరించీ!

83. వాలిన దీగయొ దోమయొ
వీలుగ జూడంగ లేము వీపుల నాపై
తోలంగ జేతులందవు
చాలిక మార్చాలి నీ డిజైను విరించీ!

84. పరువెత్తు నావు దూడలు
మరు క్షణమున నపుడె పుట్టి మరి మానవులో
పురుడై యేడాదైనను
సరిగా అడుగిడుటె రాదు చాలు విరించీ!

85. కాపుదల కున్న రెప్పలు
చూపులనే కత్తిరించి చులకన చేయున్
కాపుగ నుంచిన కంచెయె
ఏపగు సస్యమును మేయ నెట్లు విరించీ?!

91. ఖర్చు పెట్టుకొనగ కాలంపు ధనమిచ్చి
వ్యయము జూచుకొనెడి ప్రజ్ఞ నిచ్చి
దాచు కొనగ నీని పేచీని కల్పించి
మోసగించినావు పో విరించి!

92. అన్నమైన దినక నపరంజి మింగి హి
రణ్య గర్భు డనగ రహి వహింప
ఆది పాలకుండె అవినీతి పరుడన్న
చెడ్డ పేరు వచ్చె - జీ! విరించి!

93. తప్పుడు సాక్ష్యము లిచ్చుట
తప్పుడు పని యనక - దాని తస్సా రవలా -
ఇప్పించి నాడ వప్పుడు
తప్పటడుగు తాతకైన తప్పె విరించీ!

94. మాపాలికి నీ కలిలో
శాపముల విమోచనముల జాడలు లేకుం
డా పరిహరించినాడవు
శాపార్హుడె ప్రతి నరుండు శఠుడు విరించీ

95. తెలుపును నలుపును జేకొని
సలిపితివీ సృష్టి - దాని ఛాయల లోనన్
తెలుపు ధనము నలుపు ధనము
కలగలిపి సృజించినాము కలిమి విరించీ!

101. పెను రచన చేసినప్పుడు
కనబడు చిరు తప్పిదములు కాదన గానీ -
ఇని ముని....ఇని ముని....ఇని ముని
ముని మనుమని వెక్కిరింత ముద్దు విరించీ!

102. తప్పో ఒప్పో తెలియదు
చెప్పాలనిపించి నీకు చెప్పితి నయ్యా
ఒప్పైనను దీవించుము
తప్పైన క్షమించుమయ్య తాత విరించీ!

103. దాటగ వచ్చు భవాండ క
వాటము నైనను రవంత భయపడకుండా
దాటగ రానిది నీచే
వాటముగా వ్రాయబడిన వ్రాత విరించీ!

104. సర్వమ్మును నీ సృష్టియె
నిర్వాకంబంత నీదె - నీవిచ్చినదే
గర్వింపక నీకిచ్చెద
"సర్వం బ్రహ్మార్పణం" నిజమ్ము విరించీ!

"సంపూర్ణం"

డా. డి.యస్. గణపతిరావు

జననీ జనకులు:
దేవగుప్తాపు సూర్యవిజయలక్ష్మి
కూటంరాజు గార్లు

జననము :
14-07-1961

స్వగ్రామము :
కాట్రావులపల్లి, తూర్పుగోదావరి జిల్లా

విద్య :
MBBS కాకినాడ రంగరాయ వైద్యకళాశాల
M.D. (Radiology) PGI, చండీఘర్

ఉద్యోగము :
కన్సల్టెంట్ రేడియోలజిస్ట్,
విజయ మెడికల్ సెంటర్, విశాఖపట్నం.

ఇతర గ్రంథములు :

త్రివేణి
అలమేల్మంగ, శివ, శారదాంబ శతకములు.

దివ్యలోచన శతకములు
రవి, చందమామ శతకములు

మకుటం లేని మహారాజులు
అద్దిరభన్న శతకము, మకుటంలేని మహారాజులు

చిరుజల్లు
ఖండకావ్యం.

పద్మవ్యూహం
దశావతార బంధ ప్రబంధము

పాండురంగ మాహాత్మ్యం (రసజ్ఞవ్యాఖ్య)
తెనాలి రామకృష్ణకవి ప్రణీతము

తేనెపలుకుల అన్నమయ్య

వెన్న ముద్దలు

తారాతోరణం

కాట్రావులపల్లి జ్ఞాపకాలు

అమృతవాణి

ప్రతులకు
డా. డి.యస్. గణపతిరావు
వైట్ల వేంటేజ్, ప్లాట్ నెం. 202
పెదవాల్తేరు జంక్షన్
విజయనగర పేలస్ లే అవుట్
విశాఖపట్నం - 530 017.
ఫోన్ : 9849129917